بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ  وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 17.11.2017 (TELUGU)**

# నన్ను వడిచిన, నన్ను నిరాకరించిన వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను నోటితో కాక పోయినా అతను మొత్తం పవిత్ర ఖుర్ఆన్‌ను అబద్ధీకరించెను, దేవున్ని విడిచెనని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పచున్నాను

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.11.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పద్యములో ఇట్లనిరి.

وقت تھا وقت مسیحا نہ کسی اور کا وقت  میں نہ آتا تو کوئی اور ہی آیا ہوتا

అనగా మసీహ్ అవతరించవలసిన సమయమిది. నేను రాకపోయినచో మరొకరు అవతరించేవారు.

అప్పుడు ముస్లిములు ఎటువంటి కాలమును గడుపుచుండెరనగా సరియైన భావము గల ముస్లిములు ఆందోళన చెందుచుండిరి. లక్షలాది ముస్లిములు క్రైస్తవ తీర్థం పుచ్చుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు విశ్వాసము కృత్తికా నక్షత్రమునకు చేరియుండెను. ఆచరణ రూపంలో ముస్లిములలో ధర్మము లేదా ఇస్లాం వాస్తవికత మిగిలి లేకుండెను. ఇస్లాం పట్ల చింతన కలిగినవారు ఒక మసీహ్ వచ్చి ఇస్లాం పడవను రక్షించాలని నిరీక్షించుచుండిరి. వీరిలో ఒక మహాత్ముడు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ ఆఫ్ లుధ్యాన గారు కూడ యుండిరి. వారు చాలా దూరము వరకు ఖ్యాతి గడించిరి. వారి శిష్యువులు చాలా మంది యుండిరి. వారి పుణ్యము వలన జమ్మూ వచ్చి నా కొరకు ప్రార్థన చేయగలరని ఒక సారి మహారాజా జమ్మూ వారిని ఆహ్వానించిరి. ప్రార్థన చేయించదలచినచో నా వద్దకు రావలెనని వారు అక్కడికి పోవుటకు నిరాకరించిరి. చాలా పెద్ద పెద్ద వ్యక్తులు వారి శిష్యులువుగా యుండిరి. హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు మొదటి నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను చాలా అభిమానించేవారు. అప్పటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటన చేయలేదు. ప్రకటన చేయకముందే వారు మృతి చెందిరి. అప్పటి పరిస్థితులను బట్టి వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇట్లు వేడుకొనిరి.

ہم مریضوں کی ہے تمہی پہ نگاہ  تم مسیحا بنو خدا کے لئے

అనగా మీరు మాపై దలయతలచి అల్లాహ్ తఆలా కొరకు మసీహ్ గా అవతరించగలరు.

నేను చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయకముందే వారు మృతి చెందిరి. వారే ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్ అని వారు విశ్వసించిరి. ఎప్పుడు ప్రకటించినా మీరు విశ్వసించగలరని వారు తమ సంతానము, శిష్యువులను ఆదేశించి యుండిరి. మునిగిపోతున్న ఇస్లాం పడవను ఎవరైనా రక్షించగలరంటే వారు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ గారేనని దూరదృష్టిగలవారు నమ్ముచుండిరి. ఎందుకనగా వారప్పుడు బరాహీనె అహ్మదియ్యాను రచించి ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించిరి. వారు ప్రకటన చేయనంత వరకు పెద్ద పెద్ద ధర్మపండితులు వారిని అభిమానించేవారు. కాని అల్లాహ్ తఆలా ఆదేశముతో వారు ప్రకటన చేయగానే ఈ ధర్మ పండితులే తమ స్వార్థము కొరకు వారికి వ్యతిరేకులుగా మారిరి. నేటి వరకు ఈ స్వార్థపరులైన ధర్మపండితులే వారిని వ్యతిరేకించుచున్నారు. సామాన్య ముస్లిముల హృదయములలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు

వస్సలాం, వారి జమాఅత్ పట్ల ద్వేషము కలిగించుచున్నారు. హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ అనేక రచనలు, ఉపన్యాములు, సమావేశములలో తమ ప్రకటన పట్ల సత్య నిదర్శనములను ప్రవేశపెట్టిరి. ఈ కాలపు అవసరాలను మట్టి మసీహ్ మౌవూద్ అవరతణ, వారి సత్య నిరూపన కొరకు వెలువడిన దైవ సహాకారములను తెలిపిరి. నిష్కపటులు అర్థము చేసుకొనిరి. కాని ద్వేషము, స్వార్థము, కపటము గల వారు అర్థము చేసుకోలేదు. నేనిప్పుడు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములలోనే వారు తెలిపిన కొన్ని నిదర్శనములను ప్రవేశపెట్టుతాను. వారిట్లనిరి.

సరే మా ప్రకటనను వీడండి! ప్రక్కకు పెట్టండి! నన్ను నిరాకరించినచో ఇస్లాంను మీరు కోల్పోవలసి వచ్చునని గమనించండి! పవిత్ర ఖుర్ఆన్ వాగ్దానముల మేరకు అల్లాహ్ తఆలా తన ధర్మమును రక్షించెనని నేను నిజముగా చెప్పుచున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి అయినది. ఎందుకనగా అవసరమున్న సమయములో అల్లాహ్ తఆలా తమ వాగ్దానము మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త ప్రకారము ఈ సంస్థను అల్లాహ్ తఆలా స్థాపించెను. కనుక అల్లాహ్ తఆలా అతని ప్రవక్త నిజమే చెప్పెనని రుజువయ్యెను. అల్లాహ్ తఆలా అతని ప్రవక్త మాటలు సత్యమే. వీటిని నిరాకరించు వ్యక్తి క్రూర మనస్వికుడు.

వారు 1903వ సం॥లో ఇట్లనిరి. నేను ప్రకటన చేసి 22 సం॥లు గడిచినవి. అల్లాహ్ తఆలా సహాకారములు నా వెంట గలవు. ఈ కాలములో మసీహ్ రావలెనని అందరు నమ్ముచున్నారు. నేను కానిచో మరొకరిని చూపగలరు. కాని ముస్లిముల సంస్కరణ కొరకు ఎవరో ఒక సంస్కర్త రావలెను. ఎందుకనగా నేడు పీడనము చివరి దశకు చేరినది. ముస్లిములలో కూడ పీడనము తారాస్థాయికి చేరినది. నన్ను అసత్యుడని చెప్పదలచినచో ఇందుకు రెండే మార్గములు గలవు. సంస్కరణకు వచ్చిన మరో సంస్కర్తను చూపగలరు లేదా అల్లాహ్ తఆలా వాగ్దానములను నిరాకరించగలరు. ఇలా క్షీణించిన కాలములో ఒక సంస్కర్త వచ్చుననే వాగ్దానములన్ని అసత్యమేనని ప్రకటించగలరు. ధర్మమును రక్షించలవలసిన అవసరము ఎలాగైనా గలదు. రక్షించవలసిన అవసరము లేదని చెప్పేవారు తీవ్ర తప్పిదమునకు గురగుచున్నారు.

ఇస్లాం పట్ల ఎలాంటి చింతన, సంబంధము లేనివారు లేదా చీకటి గదులలో పెరిగినందున బయటి ప్రపంచము గురించి ఏమియును తెలియని వారు ఇటువంటి విషయములు మాట్లాడగలరు. ఇటువంటి వారున్నచో వారిని పట్టించుకోవలసిన అవసరము లేదు. కాని సత్యపు కాంతి, ఇస్లాంతో ప్రేమానురాగము, సంబంధము కలిగి కాలపు పరిస్థితులు తెలిసినవారు నేడు ఒక గొప్ప సంస్కర్త అవతరించవలసిన అవసరమున్నదని నమ్ముతారు.

హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీరు నన్ను నిరాకరించినచో, నన్ను అబద్ధీకరించినచో వాస్తవానికి మీరు అల్లాహ్ తఆలా అతని ప్రవక్తను నిరాకరించువారగుదురు. వారిట్లనిరి. నన్ను నిరాకరించుట అనగా అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నిరాకరించినట్లగును. ఎందుకనగా అంతర బాహ్య పీడనము తీవ్ర స్థాయికి చేరినట్లు వారు చూచుచున్నారు. అయినను అల్లాహ్ తఆలా اِنَّا نَحۡنُ نَزَّلۡنَا الذِّکۡرَ وَاِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ వాగ్దానము ప్రకారము ఎలాంటి ఏర్పాట్లు చేయలేదా. మూసా అలైహిస్సలాం పక్షము వలె ముహమ్మదీయ పక్షములో కూడ అల్లాహ్ ఉత్తరాధికారులను పంపునను అల్లాహ్ తఆలా వాగ్దానమును వారు నమ్ముతారు. అల్లాహ్ ఈ వాగ్దానమును పూర్తి చేయలేదా. **నఊజుబిల్లాహ్**. ఇప్పుడు సమాజములో ఒక ఖలీఫా లేదు. ఇంత వరకే కాక పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మూసాతో పోల్చిన విషయమును కూడ నిరాకరించవలసి వచ్చును. ఎందుకనగా ఈ విషయములో పోలిక పూర్తి అగుటకు 14వ శతాబ్దములో ఈ

సమాజములో మసీహ్ జన్మించవలసి యుండెను. ఎందుకనగా మూసా పరంపరలో కూడ 14వ శతాబ్దములో ఒక మసీహ్ అవతరించియుండెను. ఇదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లోని اٰخَرِیْنَ مِنْهُمْ لَمَّا یَلْحَقُوْا بِهِمْ సూక్తిని కూడ నిరాకరించవలసి వచ్చును. ఇందులో అవరతించే ఒక శిష్యుని వార్త గలదు. ఇదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లోని అనేక సూక్తులను నిరాకరించవలసి వచ్చును. కనుక నన్ను నిరాకరించుట ఒక సులభమైన విషయమా అని గమనించగలరు. నేను స్వయముగా ఈ విషయమును చెప్పడం లేదు. నన్ను విడిచిన, నన్ను నిరాకరించిన వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను నోటితో కాక పోయినా ఆచరణ రూపంలో అతను మొత్తం పవిత్ర ఖుర్ఆన్‌ను అబద్ధీకరించెను, దేవున్ని విడిచెనని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పుచున్నాను.

మరల వారిట్లనిరి. నన్ను నిరాకరించుట నా నిరాకరణ కాదు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరాకరణ అగును. నన్ను నిరాకరించుటకు సాహసించే ముందు తమ హృదయములో ఆలోసించి ఎవరిని నిరాకరించు చున్నారో ఆలోచించి నిర్ణయించుకోవలెను.

ఈ విషయమును ఇంకా వివరించుచు వారిట్లనిరి. తమను నిరాకరించినచో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిరాకరించినట్లు ఎట్లగునో తెలుపుచు వారిట్లనిరి. ప్రతి శతాబ్దములో ఒక సంస్కర్త అవతరించునను వాగ్దానము **మఆజల్లాహ్** అసత్యమగును. امامكم منكم వారు తెలిపినది కూడ **మఆజల్లాహ్** తప్పుగా తేలెను. శిలువ పీడనము సమయమున ఒక మసీహ్ మహ్దీ అవతరించు శుభవార్త వారిచ్చినది కూడ **మఆజల్లాహ్** తప్పుగా తేలును. ఎందుకనగా పీడనము ఏర్పడినది కాని అవతరించే ఇమామ్ ఇంకా రాలేదు. ఈ విషయములను ఒకరు అంగీకరించినచో అతడు ఆచరణ రూపంలో అసత్యుడిగా నిర్ణయించబడును. కనుక నేను ఎంతో స్పష్టముగా తెలుపుచున్నాను. నన్ను నిరాకరించుట సులభము కాదు. నన్ను అవిశ్వాసి అని నిర్ణయించే ముందు తాను అవిశ్వాసిగా మారవలెను. నన్ను అధర్ముడు, దుర్మార్గుడు అనుటలో సమయము పట్టును కాని తాను తక్షణమే దుర్మార్గుడు, అవమానితుడగును. ఖుర్ఆన్, హదీసును నేను విడిచానని తెలిపే ముందు తాను ఖుర్ఆన్, హదీసును వీడవలసి వచ్చును. నేను ఖుర్ఆన్, హదీసును బలపరచుచున్నాను. నేను దుర్మార్గుడను కాను. నేను మహ్దీని. అందరికంటే ముందుగా విశ్వసించినవారిలోని వాడను. అల్లాహ్ తఆలా నాకు తెలిపినాడని నేను తెలుపుచున్నది సత్యము. అల్లాహ్‌ను నమ్మేవాడు, ఖుర్ఆన్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమని నమ్మేవానికి ఈ నిదర్శనము సరిపోవును. నా నోట విని మౌనము వహించవలెను. కాని ధైర్యముతో అగౌరవపరచిన వ్యక్తికి ఏ చికిత్స గలదు. అల్లాహ్ స్వయముగా అతనికి నచ్చచెప్పును.

మసీహ్ మౌవూద్ గురించి గల పలు సంకేతములను ప్రస్తావించుచు వారిట్లనిరి. వాస్తవానికి ఈ రైలు శాఖ మసీహ్ మౌవూద్ కొరకు ఒక సంకేతము. దీని గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ సంజ్ఞ గలదు. واذا العشار عطلت అనగా పది మాసముల గర్భము గల ఆడ ఒంటెలు కాపల కాయక వదిలి వేయబడును. ధర్మబద్ధత నిష్టాపరతతో యుండును. వీరు గమనించినచో ليتركن القلاص లో కూడ రైలు వైపే సంజ్ఞ గలదు. రైలు గురించి ఇందులో సంజ్ఞ లేనిచో మరే విషయము వలన ఒంటెలను వీడినారో చెప్పగలరు. మసీహ్ కాలములో రవాణా సౌకర్యములు ఏర్పడునని గత గ్రంథములలో కూడ సంజ్ఞ గలదు. ఎన్ని సంకేతములు పూర్తి అయినవనగా వీరు పోటి నుండి తప్పుకుంటున్నారు. మహ్దీ సంకేతముల కొరకు నిర్ణయించబడిన విధముగా రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించలేదా. ఆది నుండి ఇటువంటి వాహనము ఇప్పటి వరకు వెలువడలేదు. మసీహ్ మౌవూద్ జన్మించినారని సంకేతములు సూచించుచున్నవి. మమ్ములను వీరు విశ్వసించనిచో ఎవరి హక్కులో ఈ సంకేతములు పూర్తి అయినవో తెలుపగలరు.

సదుద్ధేశముతో నిదర్శనములను చూచి అర్థము చేసుకోగలరు. మొండితనము ప్రదర్శించదలచినచో ఏమియును కనిపించదు. పవిత్ర ఖుర్ఆన్ కూడ మార్గదర్శనము చేయలేదు. సత్యాన్వేషులైన ప్రతి ఒక్కరు మా ప్రకటన గురించి సాక్ష్యము అడగవచ్చును. ఇందుకు ప్రవక్తలు తెలిపినదే మేము తెలిపెదము. అనగా ఖుర్ఆన్, హదీస్, వివేక నిదర్శనములు అనగా ప్రస్తుత అవసరములు, అల్లాహ్ తఆలా నా హస్తమున బహిర్గతపరచిన సంకేతములు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఉత్తరాధికార పరంపరను స్థాపింతునని ఖిలాఫత్ సూక్తిలో అల్లాహ్ తఆలా స్పష్టముగా వాగ్దానము చేసెను. ఈ సంస్థను మొదటి ఖిలాఫత్ పరంపరతో పోల్చెను. అతడిట్లనెను. كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ఈ వాగ్దానమును నెరవేర్చుటకు, ఈ పోలిక పరంగా మూసా పరంపరలో గొప్ప ఖలీఫా మసీహ్‌ను పంపినట్లే ముహమ్మదీయ పరంపరలో కూడ చిరవలో ఒక మసీహ్ రావలసియుండెను. 3వ విషయమేమనగా اِمَامُکُمْ مِنْکُمْ అనగా మీ ఇమామ్ మీలో నుండే అవతరించునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. 4వ విషయమేమనగా ప్రతి శతాబ్ద చివరలో ఒక సంస్కర్త పంపబడునని వారు తెలిపిరి. కనుక ఈ శతాబ్దికి సంస్కర్త వచ్చి సంస్కరణ చేయవలసి యుండెను. తద్వారా ప్రస్తుత పీడనములు సంస్కరించబడును. ఇప్పుడు అన్నిటికంటే పెద్ద పీడనము, మోసము క్రైస్తవ పీడనమే. కనుక ఈ శతాబ్దమునకు గల సంస్కర్త శిలువను విరిచేవాడిగా యుండవలెను. అతని ద్వితీయ నామమే మసీహ్ మౌఊద్. 5వ విషయమేమనగా మూసా పరంపరతో పోలిక కొరకు ముహమ్మదీయ పరంపరలో కూడ ఒక గొప్ప ఖలీఫా 14వ శతాబ్దములో రావలసియుండెను. ఎందుకనగా మూసా తరువాత 14వ శతాబ్దములో మసీహ్ అలైహిస్సలాం అవతరించిరి. ఆరవ విషయమేమనగా మసీహ్ మౌఊద్ కొరకు నిర్ణయించబడిన సంకేతములలో చాలా వరకు పూర్తి అయినవి. ఉదా॥ సూర్య, చంద్ర గ్రహణము రమజాన్‌లో రెండు సార్లు అగుట. హజ్‌నుండి నివారించబడుట, జుస్సినీన్ నక్షత్రము వెలువడుట, మహమ్మారి ప్రబలుట, రైలు ప్రారంభమగుట, ఒంటెలు నిరుపయోగంగా మారుట. ఏడవ విషయము: అవతరించే ఆ వ్యక్తి ఈ సమాజములో నుండే అవతరించునని ఫాతిహా అధ్యాయములోని దుఆతో కూడ ఇదే రుజువైనది. అవతరించే వ్యక్తి ఈ సమాజములోనే అవతరించునని వందలాది నిదర్శనములు గలవు. అతని రాకకు ఇదే నిర్ణీత సమయము. అల్లాహ్ తఆలా సువార్తవాణి ప్రకారము రావలసిన వ్యక్తిని నేనే. ప్రవక్తృత్వ విధానములో ఆది నుండి అల్లాహ్ తఆలా విధించిన పద్ధతి ప్రకారము ఆశించిన ప్రతి ఒక్కరు నాతో సాక్ష్యము పొందవచ్చును.

అల్లాహ్ తఆలా ప్రపంచాన్ని, పాకిస్తాన్‌ను కూడ ప్రతి ముస్లిం దేశమును కూడ అల్లాహ్ తఆలా పీడనము, మోసము నుండి రక్షించుగాక! అల్లాహ్ తఆలా ముస్లిములను ప్రత్యేకంగా కరుణించుగాక! నేటి పరిస్థితులను బట్టి ముస్లిములకు వ్యతిరేకంగా పన్నుచున్న కుట్ర చాలా భయంకరమైనది. ఇప్పటికి వారు అర్థము చేసుకోనిచో తరువాత చాలా పశ్చాత్తాపపడవలసి వచ్చును. అల్లాహ్ తఆలా కరుణించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

................................................................................

................................................................................

................................................................................